# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ బుధవారం, 23 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 360 పేజీలు 08 వెల : 6/-


## ఓర్వలేకే కేసీఆర్ కిట్ల నిలిపివేత

- దవాఖానల రూపు మార్చిన కేసీఆర్
- నిర్వీర్యం చేసిన రేవంత్ సర్కార్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా బాలల తల్లులకు 5వేల కేసీఆర్ కిట్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కేసీఆర్‌కు మంచిపేరు వస్తుందని ఓర్వలేకే కేసీఆర్ కిట్ల పథకానికి కాంగ్రెస్ సర్కారు మంగళం పాడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు పెరిగాయని, శిశు మరణాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. ఇంతటి బృహత్తర పథకాన్ని నిలిపివేయడంతో నిరుపేద తల్లులెందరో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులతో కలిసి తన పుట్టిన రోజు వేడుకను జరుపుకొన్నారు.

## కులగణనను సక్సెస్ చేశాం..

మా బాటలోనే కేంద్ర సర్కార్ : ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కులగుణన సర్వే అవసరం లేదన్న మోడీని జనగణనతో పాటు కులగణన కూడా చేస్తామనేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేసిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుతం పకడ్బందీగా, విజయవంతంగా కులగణన సర్వే పూర్తి చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకి ముందు, సర్వేకి తర్వాత అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతున్నదని అభిప్రాయపడ్డారు. కులగణన సర్వే చారిత్రాత్మకమైందని వ్యాఖ్యానించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల మద్దతు కూడగట్టేందుకు ఢిల్లీకి వెళ్తున్నామని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో భట్టి మాట్లాడుతూ బీసీ బిల్లును త్వరితగతిన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మద్దతు కూడగట్టడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది ఎంపీలు కూడా కలిసి వస్తారని గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని మా నాయకుడు రాహుల్‌గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారని గుర్తు చేశారు. ఆ మేరకు విజయవంతంగా కులగణన పూర్తి చేసి క్యాబినెట్‌లో, ఆ తర్వాత అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింపజేశామన్నారు. కులగణనలో తెలంగాణ దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రమైనా కుల గణన చేపట్టాలంటే తెలంగాణ ప్రభుత్వాన్ని అనుసరించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. గతంలో దేశంలో చేపట్టిన వివిధ రకాల సర్వేలు, వారి అనుభవాలను సైతం పరిగణనలోకి తీసుకున్నామని గుర్తు చేశారు. సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి తయారీ విధానం, జిల్లా, రాష్ట్రస్థాయిలో భాగస్వాములందర్నీ సర్వేకు ముందే సమావేశపరిచి వారి అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళ్ళామన్నారు. ప్రతి 150 ఇండ్లకు ఒక బ్లాక్,

మిగతా 8లో..

## రాష్ట్ర సర్కారు వైఫల్యాలను ఎండగట్టండి

- నాయకులందరినీ కలుపుకొని వెళ్లండి
- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- రాంచందర్‌రావుకు జేపీ నడ్డా దిశానిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని, నాయ కులందరినీ కలుపుకుని వెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్.రాంచందర్‌రావుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వచ్చిన రాంచందర్‌రావు మంగళవారం జేపీ నడ్డాను పార్లమెంటులోని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఆయన వెంట కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్ ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, కేంద్ర పథకాల అమలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయాలని, పార్టీ నేతలకు, కార్యకర్తలకు పార్టీ జాతీయ నాయకత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని జేపీ నడ్డా.. రాంచందర్‌రావుకు భరోసానిచ్చారు. కాగా, ఈ భేటీలో రాజాసింగ్ రాజీనామా అంశం, ఈటల రాజేందర్, బండి సంజయ్ పరస్పర విమర్శల అంశాలు చర్చకు వచ్చినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి

మంత్రి పొన్నం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం అసాధ్యం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వ్యాఖ్యానించినందుకు నిరసనగా ఆ పార్టీ తెలంగాణ ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. బిసిలకు బిజెపి వ్యతిరేకమని తాను మొదటి నుంచీ చెబుతున్నానని ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రాంచందర్ రావు మరోసారి తన అసలు స్వరూపం బయట పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. బిసిలకు 42 శాతం రిజరేషన్లు కల్పించడం సాధ్యమేనని అన్నారు. గతంలో తమిళనాడు ప్రభుత్వం కల్పించిందని ఆయన ఉదహరించారు. రామచందర్ రావు వైఖరికి నిరసనగా ఆ పార్టీ ఎంపీలు తమ సభ్యత్వాలకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## దద్దరిల్లిన పార్లమెంట్

బీహార్‌లోని ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల ఆందోళన

రెండోరోజూ వాయిదాల పర్వం.. ఉభయ సభలు నేటికి వాయిదా



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండోరోజూ ఎలాంటి చర్చ లేకుండా సాగాయి. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాను సవరిస్తుండటాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు మంగళవారం ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ సింగ్ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వినిపించుకోలేదు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాల హోరెత్తించారు. దీంతో ఉభయ సభల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్షాల సభ్యుల ఆందోళనతో ఉభయసభలు తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదాపడ్డాయి. ఆ తరువాత పునఃప్రారంభమైనప్పటికీ పరిస్థితుల్లో ఏం మార్పు రాలేదు. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైన సభల్లో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో ఉభయసభలు నేటికి వాయిదా పడ్డాయి.

## మాటల్లో ఫేకుడు.. ఢిల్లీకి వెళ్లి జోకుడు

సిఎం రేవంత్ పై హరీష్ రావు ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు.. మాటల్లో ఫేకుడు, ఢిల్లీకి వెళ్లి జోకుడు ఇదేనా సిఎం రేవంత్ రెడ్డికి తెలిసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు విమర్శించారు. నెల మొదలై 22 రోజులు గడస్తున్నా హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. హోం గార్డులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలోని హోంగార్డు సోదరుల ఆవేదన వినాలని సూచించారు. భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో పని చేస్తున్నవారికి జీతాలు రాలేదని చెప్పారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు.. చేతిలో చిల్లిగవ్వలేక అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చెయ్యాల్సిన దుస్థితి నెల కొందని, ఇఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేరని ఆరోపించారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వీరికి ఏం సమాధానం చెబుతారు..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మంత్రిగా ఉన్న హోంశాఖలోనే ఇలాంటి దుర్బర పరిస్థితులా..? అని అడిగారు. వెంటనే హోంగార్డులకు వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు!

- తొలి దశలో జీహెచ్ఎంసీ పరిధిలో అమలు
- పేదలు నివసిస్తున్న చోటే జీ౦3 పద్ధతిలో నిర్మాణం
- 4 జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష
- అవసరమైన స్థలాలను గుర్తించాలని ఆదేశం
- గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పథకం తొలిదశ కొలిక్కి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ కింద ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొలిక్కి రావడంతో తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన కార్యాచరణపై మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించామన్నారు. పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటే జీ౦3 విధానంలో ఇళ్లను నిర్మించి ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేటు వ్యక్తులకు చెంది.. పేదల ఆధీనంలో ఉన్న స్థలాలు, కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రతి జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు. పట్టణాల్లోని అసెంబ్లీ స్థానాల పరిధిలో ఉన్న జనాభాను

మిగతా 8లో..

TIMES OF VARTHA (23-07-2025)_times of varha main (13-2).qxd 7/23/2025 5:46 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి
### దొంతగొని అమరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం బందును విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడి అరికట్టలను డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపు నియ్యడం జరిగింది.దీని మేరకు ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్ గారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తేవాలని అనేక ఏండ్లుగా విద్యార్థి యువజన సంఘాలు పోరాటాలు చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వహిస్తున్నాయని పేర్కొన్నారు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లే విద్యా రంగం కనుమరుగుపడు పోతుందని తెలిపారు పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల మౌలిక వసతులు కల్పించాలని నిధులు కేటాయించాలని కోరారు బెస్ట్ అమాయింట్మెంట్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులో విద్యార్థులు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఎమ్మెల్సీల జీతాలు ఆగడం లేదు కానీ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీమిక్స్ మాత్రం ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఆపుతున్నాయని నేను డిమాండ్ చేస్తా ఉన్నాం కావున తక్షణమే ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించి ఈ యొక్క ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని మేము డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో సెక్రటేరియట్ ముట్టడికైనా అసెంబ్లి ముట్టడి కైనా వెనకాడమని చెప్పి ఎస్ఎఫ్ఐ గా మేముడిమాండ్ చేస్తా ఉన్నాం..

## దేశవ్యాప్త బౌద్ధుల హక్కుల సాధనకు శాంతియుత ఉద్యమం

### ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ జిల్లా అధ్యక్షుడు కంబ్లె దేవిదాస్

### జిల్లా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహాధర్నా




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశవ్యాప్త బౌద్ధుల హక్కుల సాధనకు శాంతియుత ఉద్యమం నిర్వహిస్తున్నామని ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ జిల్లా అధ్యక్షుడు కంబ్లె దేవిదాస్ అన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి కాంబ్లె దేవదాస్ మాట్లాడుతూ ప్రపంచానికి బుద్ధుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర ధమ్మభూమి.భూమిలో బౌద్ధులు పరాయివారిలా ఉండాల్సి వస్తోందని ఇది సనాతన ధర్మానికి, భారత రాజ్యాం గానికి, బౌద్ధ ధమ్మానికి పూర్తి విరుద్ధమని అన్నారు. బోధ్ గయాలో బుద్ధుని జ్ఞా నోదయ స్థలమైన మహాబోధి మహావిహార్‌ను పూర్తిగా బౌద్ధుల నియంత్రణలోకి తీసుకు రావాల.

## 'ఇంటర్నేషనల్ ఆయుష్ కాంక్లేవ్'కు జీవన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈ నెల 25 నుంచి 27 వరకు దక్షిణ గోవా లోని ఐ.టి.సి.ఫార్చ్యూన్ రిసార్ట్ లో నిర్వ హించనున్న "ఇంటర్నేషనల్ ఆయుష్ కాంక్లేవ్" సదస్సులో రిటైర్డ్ ఇంటర్ విద్య అధికారి, గుంజీళ్ల మాస్టారు అందె జీవన్ రావు సూపర్ బ్రెయిన్ యోగా - ఎన్ అప్రాప్రియేట్ యోగిక్ ఎక్సర్ సైజ్ ఫర్ సుపీరియర్ ఇంటెలెక్ట్ అండ్ వెల్ బీయింగ్' అనే అంశం పై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించి ప్రసంగించ నున్నారనీ జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమల పుడి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ విశ్రాంత ఇంటర్ వృత్తి విద్యా ఆధికారి అందె జీవన్ రావును అభినందించారు.

## ఉపముఖ్యమంత్రికి విన్నపం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్రఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ని పాతర్లపాడు రైతులు, గ్రామస్తులు ,మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి నాగులవంచ బండి రేవు సమస్య మరియు నాగులవంచ నుంచి పాతర్లపాడు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంటలమయమై అధ్వానంగా తయారై ప్రమాదాలకు నిలయం అవుతుందని ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే నాగులంచబండిరేవుని శాంక్షన్ చేపించాలని, అండర్ రైల్వే బ్రిడ్జి కింద నుంచి హెవీ లోడ్లు వెళ్లడం లేదని దీని వల్ల రైతులు చుట్టూ ఐదు కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుందని, 113 రైల్వే గేట్ ను రైల్వే అధికారుల ద్వారా మాట్లాడి తెరిపించాలని బట్టికి విన్నవించడం ఈ సమస్యలు బట్టి కి తెలిపిన వారిలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామ కృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా శేషగిరిరావు, సొసైటీ డైరెక్టర్ మద్దినేని పరిణిత నాగేశ్వర రావు, రైతులు కంచుమర్తి గోవర్ధన్, పోనాటి వెంకటేశ్వర్లు, గుత్తా రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి నాయకులు తాళ్లూరి రాము తదితరులు కలిసి ఈ సమస్యల్ని విన్నవించడం జరిగింది.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్లు కీలకం

### కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు స్పష్టీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవ హరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళ వారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచి వాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్య దర్శులు, విభాగాధి పతులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి వీ.సీలో పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహాలలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వన మహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై మంత్రులు సమీక్షిస్తూ, కలెక్టర్లకు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో వాటి అమలులో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. తనిఖీలు నిర్వహిస్తూ వారంలో ఒకరోజు అధికారులు హాస్టళ్లలో బస చేయాలి ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ వారంలో ఒకరోజు అధికారులు హాస్టళ్లలో బస చేయాలని ఆదేశించారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించేలా చూడాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. హాస్టళ్ల ప్రాంగణా ల్లో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు,321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు నిర్వాహణ తీరును పర్యవేక్షించడంపై పలు సూచనలు చేశారు.అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రగతిని మంత్రులు సమీ క్షిస్తూ, ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసు కోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారునికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలన్నారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేల్పూర్ గంగవ్వ జీవిత ఆలోచన విధానం అందరికీ స్ఫూర్తిదాయకం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య తల్లి వేల్పూర్ గంగవ్వ జీవితం, ఆమె ఆలోచన విధానం అందరికీ స్ఫూర్తిదాయకం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న గంగవ్వ మరణించారు. ఆమె పార్థివ దేహాన్ని మోపాల్ మండలం తాడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తలు 'అమర్ రహే గంగవ్వ' అంటూ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ వేల్పూర్ గంగవ్వ పేద కుటుంబాలలో పుట్టి తన కుమారుడు భూమయ్యను చదివిపించిందని, చదువు పూర్తయ్యాక భూమయ్య విప్లవోద్యమంలో రైతు కూలీ సంఘానికి ఆకర్షితుడై నేడు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షునిగా, న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడిగా ఉన్నాడని, సమాజం కోసం, పేద ప్రజల రాజ్యం కోసం తన కన్న బిడ్డను అప్పగించటం గొప్ప విషయమని,వేల్పూరు గంగవ్వ తను చనిపోయి కూడా మరో వ్యక్తికి ఉపయోగపడాలని తనకండ్లను లయన్స్ క్లబ్ వారికి దానం చేసిందని, నేత్రదానమై ఇతరులకు చూపువై భావితరాలకు ఆదర్శమై నిలిచిన వేల్పూర్ గంగవ్వను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ అంతిమయాత్రలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్,



జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, జిల్లా నాయకులు నీలం సాయిబాబా, ప్రజా సంఘాల నాయకులు కంజర భూమయ్య, గౌతం కుమార్, పర్వాన్న, ఎర్రన్న, చిన్నయ్య, నర్సన్న, శివకుమార్, సత్యం, రమేష్, జన్నారపు రాజేశ్వర్, జెపి గంగాధర్, సాయినాథ్, మల్లికార్జున్, నాతన్, భారతి, అబ్దుల్, నర్సన్న, బంధువులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత - సేవా కార్యక్రమాలపై అవగాహన అవసరం





### ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు

### డాక్టర్ మద్దుకూరి సాయిబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేటి సమాజంలో విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత - సేవా కార్యక్రమాలపై అవగాహన అవసరం అని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు అన్నారు. సేవా కార్యక్రమాలు,సామాజిక బాధ్యతను విద్యార్దుల్లో కలిగించే దిశగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా"సేవే మార్గం-అవగాహనే లక్ష్యం"గా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు,సామాజిక బాధ్యత కలిగించేలా అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మద్దుకూరి సాయిబాబు తెలిపారు.విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత, సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించటం ద్వారా వారంతా మంచి మార్గం వైపుగా నడిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.సర్విస్ ఫిల్డ్ వర్క్ లో విద్యార్థులు నేరుగా పాల్గొంటు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని, వారు చేసే కార్యక్రమాలను విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఈ ప్రాజెక్టు జిల్లాలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రారంభించినట్లు సాయిబాబు తెలిపారు.అనాధలు,అభాగ్యులు, నిరాశ్రయులు, విధివంచితులు రోడ్లపై ఎలాంటి అవస్థలు పడుతున్నారు,వృద్ధాప్యంలో వచ్చే ఇబ్బందులు, కుటుంబాలకు దూరమైన విదివంచితుల దుస్థితిని విద్యార్థులకు వీడియో ప్రెజెంటేషన్ ద్వారా వివరించి అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు,సమాజం,పెద్దల పట్ల నడుచు కోవాల్సిన పలు అంశాలపై వివరించారు.ఈ ప్రాజెక్టు నిరంతరం కొనసాగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నిర్మించాలని బిఎల్పి ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నిర్మించాలని బహుజన లెఫ్ట్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ ముందు బహుజన లెఫ్ట్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత మాట్లాడుతూ.ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో గత నాలుగు సంవత్స రాలుగా ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న అర్హులైన పేద ప్రజలకు వెంటనే ఇళ్ల పట్టాలు



మంజూరు చేసి, ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన విధంగా సంవత్సరాల తరబడి ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి



ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా అనంతరం సబ్బని లత ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్య క్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాధా,బాలరాజు,లక్ష్మి, రుక్షిత,సాయమ్మ, కొండన్న, మన్నెమ్మ, ఇర్ఫాన్ బేగం, పర్సనవేగం, సావిత్రి, రమ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-07-2025
3

# కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్ అన్నారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శి స్తున్నదని, ప్రధానంగా నీటి వనరుల వినియోగంలో రాష్ట్రాల మధ్య విభేదాలు రాకుండా పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల నిర్మాణంలో జాతీయ హోదాను కల్పించాలని, పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి విన్నవించుకున్న జాతీయ హోదాను కల్పించ˴డంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శి స్తున్నదని, రాష్ట్రానికి ఇచ్చిన అనేక హామీల అమలులో కూడా సవతి తల్లి ప్రేమను కనపరుస్తున్నదని, ఫలితంగా రాష్ట్ర ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆయన అన్నారు. అనేక వివాదాస్పద అంశాలలో కేంద్రం జోక్యం చేసుకోక పోవడంతో సమస్యలు పరిష్కారం కాకుండా కాల యాపన జరుగుతుందన్నారు.ప్రధానంగా నీటి వినియోగం పైన, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించ డంలో ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలో విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ జరిగినప్పటికీ అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. నిజామాబాద్ - ఆదిలాబాద్ నుంచి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైనప్పటికీ నిజామాబాద్ టు ఆదిలాబాద్ కానీ, బోధన్ టు బీదర్ రైల్వే లైన్ ఏర్పాట్లలో చొరవ చూపకపోవడంతో జిల్లా అభివృద్ధిలో వెనుకబడు తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ రైల్వే మెట్రో లైన్ విస్తరణకు కావలసిన నిధులను సమీకరించడంలో వెనుకబడ్డారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటంలో నిధుల కొరత సాకుతో కాలయాపన చేయటం సరైనది కాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపురం గ్రామపంచాయతీ నందు ఉచిత ఆరోగ్య శిబిరం..




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తిరుమలాపురం గ్రామపంచాయతీ నందు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనైనది. ఈ ఆరోగ్య శిబిరానికి 38 మంది రోగులు వచ్చి నారు. చిరు వ్యాధులకు చికిత్స చేయించుకుని మందులు తీసుకొని అయినది.అదేవిధంగా సీజన్లో వచ్చేటువంటి డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా జ్వరాలు రాకుండా యాంటీ లార్వా మెథడ్స్ డీ వాటరింగ్ కార్యక్రమాల్ని చేపించిన అయినది .అదేవిధంగా ప్రజలకు ఆరోగ్య విద్య చేయనైనది .ఈ కార్యక్రమంలో మండల సిహెచ్ఓ వీరేందర్, సూపర్వైజర్ కృష్ణారావు, సిస్టర్స్ రాజమ్మ, రేణుక, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉమా, శ రాణి, అంగన్వాడి నాగరత్నం మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మంగళవారం మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర చింతకాని మండలంలోని లచ్చగూడెం, చింతకాని, పాతర్లపాడు, నాగులవంచ గ్రామాల్లో పర్యటించడం జరిగింది. లచ్చగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన ఆయిల్ పామ్ అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన కలుగు లాభాలను సబ్సిడీలు గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే నానో యూరియా మరియు డి ఎ పి గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస , వ్యవసాయం విస్తీర్ణ అధికారి బి రాము, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.


# ఎరువుల దుకాణాలు తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలోని కొదుమూరు చింతకాని, కోమట్లగూడెం, పాతర్లపాడు,నాగులవంచ గ్రామాల్లోని సొసైటీలను, ఫెర్టిలైజర్ షాపు లనుఏడిఏ మధిర విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చంద వద్దని చెప్పారు. అలాగే ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి మానస పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం



## ముఖ్య అతిథి డిప్యూటీ ఎమ్మార్వో లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలములోని వెంకటాపూర్ తండాలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఎమ్మార్వో లక్ష్మణ్ హాజరై, వెంకటాపూర్ తాండ గ్రామంలోని లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ, కొత్త రేషన్ కార్డులు పేద ప్రజలకు వరం లాంటివని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవసత్ భీమ్ రావు, గుగులోత్ లక్ష్మణ్, సాయిలు, లక్ష్మి,కేతావత్ సరోత, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# "పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి"






## సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలి
## సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులకు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలి
## ట్రాఫిక్ సమస్య అధిగమిస్తూ ప్రమాదాల నివారణ పై అవగాహన చేపట్టాలి
## గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉంటూ వాటిని నిషేధించాలి
## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య
## ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని పర్యవేక్షించిన సిపి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరూ పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. మంగళవారం ఆయన ధర్పల్లి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం లాంఛనంగా స్వీకరించారు. అనంతరం ఏసిపి, ధర్పల్లి ఇన్స్పెక్టర్, ధర్పల్లి ఎస్సై, సిరికొండ ఎస్సైలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ విభాగం నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ధర్పల్లి సర్కిల్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ సర్కిల్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి ఆ గ్రామాలలోని సమాచారం తమ పై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలన్నారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది 24%ళ%7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుంచి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏ.సి.పి రాజా వెంకటరెడ్డి, ధర్పల్లి సిఐ బిక్షపతి, ధర్పల్లి ఎస్.ఐ ఎం. కళ్యాణి, సిరికొండ ఎస్.ఐ జె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన శ్వేతను సన్మానించిన మిత్రబృందం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పట్టా సాధించిన చిన్ననాటి క్లాస్మేట్ డాక్టర్ ఎస్. శ్వేతను తోటి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా వృక్షశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా అందుకున్న శ్వేతను నిజామాబాద్లోని వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బలో 2002 - 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. శ్వేత 2024 ఫిబ్రవరి 20న తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో గల రెండు సరస్సులలో ప్లాంక్టోనిక్, మ్యాట్ఫార్మింగ్ ఆల్గల్ కమ్యూనిటీల వైవిధ్యాన్ని సూచిస్తూ పర్యావరణ అధ్యయనాలు అనే అంశంపై చేసిన పరిశోధన పత్రాన్ని సమర్పించి డాక్టరేట్ పొందారు. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ ఎం. అరుణ మార్గదర్శనం వహించారు. ఈ సందర్భంగా మిత్రబృందం సభ్యులు శ్వేత ను శాలువాతో సత్కరించి విద్యా రంగంలో ఆమె సాధించిన ఈ ఉన్నత స్థాయి విజయానికి మనస్ఫూర్తిగా అభినందనలు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామస్తులు వర్షాలు కురవాలని గ్రామదేవతలకు మంగళవారం జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఆయాల్లో ఉన్న దేవతలకు ప్రత్యేకమొక్కులు చెల్లించి వర్షాలు కురవాలని ప్రార్థించారు.వానాకాలం మొదలైనప్పటి నుంచి వర్షాలు మొదట్లో ఒకసారిపడి ఇప్పటికి మళ్లీ జాడలేకపోవడంతో రైతులు తీవ్రఆందోళన చెందు తున్నారు.ఇప్పటికే సాగుచేసిన రైతులు వర్షాల కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు.ఈ క్రమంలో గ్రామ దేవతలకు జాలాభిషేకాలు నిర్వహించాలని గ్రామస్తులు నిర్ణయించి గత మూడు రోజులుగా గోదావరి నది నుండి జలాలను తెచ్చి గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు జాలాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.వర్షాలు సంవృద్ధిగా కురియాలని కోరారు. అనంతరం గ్రామ శివారులోని మహాలక్ష్మి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటిన ఏసీపీ శ్రీనివాస్...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళ వారం సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఏసీపీ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణ విధులు నిర్వహిస్తూనే సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.పర్యావరణం బాగుంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ విజయ్ బాబు, పట్టణ ఎస్సై హబీబ్, ఏఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-07-2025


# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, ఎల్.ఆర్.ఎస్ అంశాలపై కలెక్టర్ మంగళవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, వార్డు ఆఫీసర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వ వైఖరితో వ్యవహరిస్తున్న ఎంపీడీఓ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. ఈ తరహా వైఖరిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను రెండు రోజుల్లోగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు.



క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుంచి లిఖిత పూర్వకంగా లేఖలు తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి 15 రోజుల్లోపు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వన మహోత్సవం విజయవంతానికి త్వరగా చూపాలి..వన మహోత్సవం కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. వర్షాల కోసం ఎదురు చూడకుండా నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులను,




విద్యార్థులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా దోమల నియంత్రణ చర్యలను విస్తృతం చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. కాగా, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు సత్వరమే ప్రొసీడింగ్ పత్రాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దౌలత్ రామ్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని కయితి తాండ గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మంజ దౌలత్ రామ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామంలో గడపగడపకి లబి ధ్దారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి బామన్ సురేష్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్,అనిల్ జనరల్ సెక్రెటరీ,వెంకట్రావు,దశరథ్,హరిదాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ,కారోబార్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

## రాజా లింగం రైతులకు పలు సూచనలు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి రాజలింగం మంగళవారం మొక్కజొన్న, పత్తి, వరి పొలాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు తమ పొలాల్లో పంటలకు వచ్చే తెగుళ్లు,వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏదైనా తెగులు లేదా వ్యాధి వచ్చినట్లయితే,దాని నివారణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.పంటలను రక్షించుకోవడానికి రైతులు అప్రమత్తంగా ఉండటం,సకాలంలో చర్యలు తీసుకోవడం ముఖ్యమని ఆయన చెప్పారు.

# చద్మల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని చద్మల్ గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ డైరెక్టర్ గైని సాయిలు మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇది వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గోదావరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోధన్ లో నలుగురికి జైలు శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించారని మంగళవారం సీఐ వెంకటనారాయణ తెలిపారు. బోధన్ పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహి స్తుండగా మద్యం సేవించి వాహనం నడుపు పట్టుబడిన చిక్కాడ్ పల్లి గ్రామానికి చెందిన శేఖర్,పెగడపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ లపై కేసు నమోదు చేశారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరుచగా రెండు రోజులు జైలు శిక్ష,శక్కర్ నగర్ కి చెందిన షేక్ ఆయూబ్ ,మూల వినోద్ ఇద్దరు మద్యం మత్తులో 100కు పలుమార్లు ఫోన్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసిన వీరికి మేజిస్ట్రేట్ ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని సిఐ వెంకటనారాయణ తెలిపారు.

# గురువుల స్థానాన్ని ఇంటర్నెట్ భర్తీ చేయలేదు




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గురువుల స్థానాన్ని ఇంటర్నెట్ ఎన్నటికీ భర్తీ చేయలేదని ప్రముఖ వ్యక్తిత్వ విశ్వాస నిపుణులు సైకాలజిస్ట్ సురేష్ సంద్ర అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని విజయ సాయి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కొందరు అధ్యాపకుల పై దాడులకు పాల్పడుతున్న సంఘటనలు కలిచివేసే విధంగా ఉన్నాయని అన్నారు.తల్లి దండ్రులు పిల్లలకు వ్యక్తిగత విలువలు నేర్పించడం ద్వారా సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రుల ప్రవర్తన పిల్లలపై ఎప్పటికీ ఉంటుందని అన్నారు.విద్యార్థి దశ నుంచి పిల్లలకు ఆర్థిక విలువలు నేర్పించాలని సూచించారు. డబ్బు విలువ తెలియడం ద్వారా వారికి భవిష్యత్తులో ఇటువంటి ఒడుదుడుకులు లేకుండా జీవితం గడుపుతారన్నారు. వారితో చిన్నప్పటినుంచే మార్కెటింగ్ చేయించాలని సూచించారు. ఇందు వలన డబ్బు వినియోగం పై క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. విద్యార్థి దశ నుండి పిల్లలకు మొబైల్ ఫోన్ లు అలవాటు చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, ఐ ఆర్ చక్రవర్తి, సువర్చల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన మేనేజర్ రాజశేఖర్, లైన్స్ ప్రతినిధులు శ్రీనివాసరాజు, పావులూరు వెంకటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

# శ్యాంసుందర్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన విజయ రావు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన శ్యాంసుందర్ అగర్వాల్ కు తాజా మాజీ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు బాధ్యతలను అప్పగించారు. 2024-25 సంవత్సరానికి గాను అధ్యక్షునిగా వ్యవహరించిన బీరెల్లి విజయరావు తనకు కార్యదర్శిగా సహకరించిన రేకులపల్లి గంగారెడ్డితో కలిసి 75కు పైగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను దీంతో తెలంగాణ రీజియన్ లో సుమారు 32 అవార్డులను సైతం అందుకున్నారు.రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధానంగా అక్షరాస్యత ప్రధాన లక్ష్యంగా నిరక్షరాస్యత నిర్మూలనకు పాటు పడదామన్నారు. ఈ సందర్భంగా 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రాం ప్రసాద్ సమక్షంలో బాధ్యతలను అప్పగించారు.

# బాధితులకు సెల్ఫోన్ లు అందజేత..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన ఫోన్ లను కనిపెట్టి మంగళవారం పట్టణ సీఐ వెంకటనారాయణ,ఎస్సై హబీబ్ ల చేతులమీదుగా బాధితులకు అందజేశారు.దీంతో భాదితులు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రక్తదానానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో మంగళ వారం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రక్త దానంచేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు కొరత ఉందనే సమాచారం మేరకు హెల్పింగ్ హెండ్స్ వ్యవస్థాపకులు చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్పింగ్ హ్యాండ్ ద్వారా సభ్యులు రక్త దానం చేస్తున్నట్లు తెలిపారు.రక్త దానంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.ముఖ్యంగా గర్భిణులకు ప్రసవ సమయంలో రక్తం అత్యవసరమవుతుందని పేర్కొన్నారు.రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సాకేత్ వర్మ, శివ ,దినేష్,సందీప్,ప్రమోద్ ,జోయల్,సంకల్ప్,సాత్విక్,వంశీ,విష్ణు,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుడ్ ప్యాకెట్స్ అందజేత



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాదు నగరంలోని రైల్వేస్టేషన్ ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ తమ క్లబ్ ఉపాధ్యక్షుడు పెట్టిగాడి శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకొని ఆహార పొట్లాలు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పి.రాఘవేందర్, కోశాధికారి అంకం రాజేందర్,పూర్వాధ్యక్షుడు రమేష్ కులకర్ణి, డైరెక్టర్ పొలాస సత్యనారాయణ పాల్గొన్నారు.

# లయోల పాఠశాలలో ఘనంగా బోనాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణ కేంద్రంలోని లయోల పాఠశాలలో మంగళవారం బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బోనాలు మహాలక్ష్మి అమ్మవారికి సమర్పించి మొక్కు కున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం బోనాల పండుగ వాతావరణంతో కళకళలాడింది. సాంప్రదాయ సంగీత ధ్వనులు, నృత్య ప్రదర్శనలు,ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ వేషధారణలో మెరిసి పోయారు. ముఖ్యంగా, పోతు రాజు వేషధారణలో చిన్నారులు చేసిన అద్భుతమైన నృత్య ప్రదర్శ నలు అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి.బోనాల సందర్భంగా జరిగే సాంప్రదాయ నృత్య రీతులను, సాంస్కృతిక ప్రదర్శనలను విద్యార్థులు అద్భుతంగా ఆవిష్కరించారు. రంగురంగుల దుస్తులు, సాంప్రదాయ నృత్య రీతులు, బోనం సమర్పణ దృశ్యాలు వీక్షకులను కట్టిపడేశాయి. తమ ప్రదర్శనల ద్వారా తెలంగాణ సంస్కృతి గొప్పదనాన్ని, బోనాల పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులు చక్కగా చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ మాట్లా డుతూ..లయోల పాఠశాల విద్యా ప్రమాణాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులలో విద్యావిలువలతో పాటు సాంస్కృతిక, సామాజిక విలువలను పెంపొందించడంలో పాఠశాల కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. ఈ వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన పాత్ర పోషించాయి. బోనాల పండుగ చరిత్ర, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం సాంప్రదాయ విలువల పట్ల గౌరవ భావం పెంపొందుతుందని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభ, గంగామణి, శంకర్, జయ, శ్రీలత, అనిత, కవిత, కరుణ,పద్మ,వరలక్ష్మీ, అశోక్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-07-2025
5

# కంజర జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## చదువే ఆయుధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన జిల్లా పాలనాధికారి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మోపాల్ మండలం కంజర గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, బాత్ రూంలు, లైబ్రరీ తదితర వాటిని పరిశీలించారు. పిల్లలు ఆరు బయట భోజనం చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, పాఠశాల ప్రిన్సిపాల్ మురళిని ఈ విషయమై ప్రశ్నించారు. అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన డార్మెటరీ బ్లాక్ అందుబాటులో ఉన్నప్పటికీ ఆరు బయట భోజనం ఎందుకు పెడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే భవనం ఇంకనూ తమకు అప్పగించలేదని ప్రిన్సిపాల్ తెలుపగా, ప్రాంతీయ సమన్వయకర్త (ఆర్సీఓ)ను కలెక్టర్ ఫోన్ లో సంప్రదించి, నూతన డార్మెటరీ బ్లాక్ విషయమై ప్రశ్నించారు. రేపటి లోగా భవనం ఆధీనంలో తీసుకోవాలని ఆదేశించారు. లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన భవనం విద్యార్థులకు ఉపయోగపడకపోతే ఎలా అని నిర్వాహకులపై అసహనం వెలిబుచ్చారు.పాత బాత్‌రూం అస్తవస్తంగా ఉ ఒడడాన్ని గమనించిన కలెక్టర్,డార్మెటరీ బ్లాక్ లోని బాత్ రూమ్‌లను విద్యార్థులు వినియోగించేలా చూడాలన్నారు.



కాగా,డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించి, విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు.మెనూలో సూచించిన కూరగాయలకు బదులు ఇతర కూరగాయలతో కర్రీ వండడం పట్ల నిర్వాహకులను నిలదీశారు. డైట్ ప్లాన్ ను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.పాఠశాల నిర్వహణను చక్కదిద్దాలని,విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాగా, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ అయ్యాయా అని ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ 9వతరగతి గదికి వెళ్లి విద్యార్థులతో భేటీ అయ్యారు.అన్ని సబ్జెక్టుల పుస్తకాలు ఇచ్చారా అని పిల్లలను ప్రశ్నించగా,పర్యావరణం సబ్జెక్టు పుస్తకం పంపిణీ కాలేదని తెలిపారు. దీంతో కలెక్టర్ పాఠశాలలోని ఓ గదిలో



భద్ర పరచిన పర్యావరణం పుస్తకాలను తెప్పించి అప్పటిక ప్పుడు తన సమక్షంలోనే విద్యార్థులకు పంపిణీ చేయించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అల్పా హారం, భోజనం రుచికరంగా ఉంటోందా..?అందు బాటులో ఉ న్నాయా అని అడిగి తెలుసు కున్నారు. చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. విద్యను ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్ఫూర్తి నింపారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం సుఖ పడ వచ్చని, కుటుంబ తలరాతను మార్చగలిగే శక్తి విద్యకే ఉందని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని సమయం వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని, సెల్ ఫోన్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.

# ఎడపల్లిలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి






వాహనాలు నడిపేటప్పుడు,రోడ్డుపై ప్రయాణించే టప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించడం అత్యవసరం అని ట్రాఫిక్ ఏసీపీ సయ్యద్ మస్తాన్ అలీ సూచించారు.ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏసీపీ సయ్యద్ మస్తాన్ అలీ మాట్లాడుతూ...రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నియమాలను అర్థం చేసుకోవడం, వాటిని పాటించడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా యువతలో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విద్యార్థులను కోరారు.ద్విచక్ర వాహనదారులు,వెనుక కూర్చున్నవారు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని ఆయన సూచించారు. రోడ్లు ఎలా సురక్షితంగా దాటాలి, జీబ్రా క్రాసింగ్‌లను ఎలా ఉపయోగించాలి, వాహనాల రాకపోకలను ఎలా గమనించాలి అనే విషయాలపై విద్యార్థులకు విలువైన సలహాలు ఇచ్చారు.అధిక వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం వంటివి చాలా ప్రమాదకరమైనవని ఆయన హెచ్చరించారు. సురక్షితమైన ప్రయాణానికి ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి తెలుసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అంతేకాకుండా, మైనర్లు వాహనాలను నడపరాదని, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనాలు నడిపేందుకు అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, ఎడపల్లి ఎస్సై రమ, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "రౌడీ షీటర్ల ఆగడాలను పూర్తిగా అనగదొక్కాలి"

## తిరిగి ఎలాంటి నేరాలు చేయకుండా తగు చర్యతీసుకోవాలి

## గంజాయికి బానిసలైన వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలి

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

## నవీపేట్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షణలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రౌడీ షీటర్ లను ప్రతీ రోజు వారి దిన చర్యను గ్రహించి వారు మళ్ళీ ఎలాంటి నేరాలు చేయకుండా తగు చర్య తీసుకోవాలని, వారి ఆగడాలను పూర్తిగా అనగద్రొక్కాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశించారు. ఈ సందర్భంగా నవీపేట్ పోలీస్ స్టేషన్ ను ఆయన పర్యవేక్షించారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ ను మొత్తం కలియతిరిగి పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసే విధంగా కృషి చేయాలి అని అన్నారు. రిసిప్షన్ సెంటర్ పనితీరును, కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని పూర్తిగా పరిశీలించారు. అదేవిధంగావాహనాల పార్కింగ్, సీసీ కెమెరాల ప్రాముఖ్యతను, వాణిజ్య సాముదయాలు, గ్రామాలలోని ప్రధానమైన చౌరస్తా లలో ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. రౌడీ షీటర్ లను ప్రతీ రోజు వారి దిన చర్యను గ్రహించి వారు మళ్ళీ ఎలాంటి నేరాలు చేయకుండా తగు చర్యతీసుకోవాలని, వారి ఆగడాలను పూర్తిగా అనగద్రొక్కాలని ఆదేశించారు. అదేవిధంగా గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరైనా గంజాయికి బానిస అయితే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సైబర్ మోసగాండ్ల నుంచి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిచాలని అన్నారు. సిబ్బది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీ.ఐ బి. శ్రీనివాస్, నవీపేట్ ఎస్ హెచ్ ఓ కే. వినయ్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో గల సి సి డి హాల్ లో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన వర్ని, చందూర్, మోస్రా,రుద్రుర్, కోటగిరి, పోతంగల్, మండలాల రేషన్కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ , బోధన్ సబ్ కలెక్టర్ వికాస్మాహాతో.అనంతరం ఆయా మండలాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి శాధిముభారక్చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూలబ్ధిదారుల వివరాలు వెల్లడించారు. మోస్రా 33 మంది లబ్ధిదారులకు రూ.33,05,280/. వర్ని మండలం 17 మంది లబ్ధిదారులకు రూ.17,01,971/. పోతంగల్ మండలం 43మందిలబ్ధిదారులకు రూ.43,04,988. కోటగిరి మండలం 32మందిలబ్ధిదారులకు రూ.32,03,271. మొత్తం 125 లబ్ధి దారులకు రూ 1,25,14,500 పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంత్ ,వర్ని, చందూర్ ,మోస్రా,రుద్రుర్, కోటగిరి ,పోతంగల్, మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# విజ్ఞాన్ హై స్కూల్‌లో బోనాల పండగ



టైమ్స్ ఆఫ్ వార్త –బిక్కనూర్

బిక్కనూర్ పట్టణ కేంద్రం లో గల విజ్ఞాన్ ఉన్నత పాఠశాల లో ఆషాడ మాస సందర్భంగా తెలంగాణ ప్రజలు నిర్వహించుకునే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్వయంగా విద్యార్థులే తెలంగాణ యొక్క సంస్కృతి,సాంప్రదాయాలను అనుసరిస్తూ పండుగలో పాల్గొన్నారు.విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయమైన పోతరాజు వేషధారణ మరియు అమ్మవార్ల యొక్క వేశాధారణ ధరించి నృత్యాల చేస్తూ బోనాల పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులకు క్లాస్ రూమ్ బోధనే కాకుండా తెలంగాణ సాంప్రదాయాలు అదేవిధంగా భారత దేశ సంప్రదాయాలు నేర్పించడంలో విజ్ఞాన్ హై స్కూల్ అనేక రకాలుగా కృషి చేస్తుందన్నారు. కేవలం చదువు ఒక్కటే కాకుండా ప్రతి విద్యార్థికి కూడా మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని విద్యాబుద్ధులతోపాటు వినయం విధేయత ప్రతి విద్యార్థికి కూడా కల్పించాలని అనేది తమ ఉద్దేశం అని ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి మా పాఠశాల ఎప్పుడు ముందుంటుంది అని అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి కూడా మాకు సంపూర్ణ మద్దతు లభిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వరద నీటిలో మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి - అందోజు శంకరాచారి



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల జనగామ గ్రామ పరిధిలో ఆరెగూడెం గ్రామంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మల్లేరు కుంట నిండడం వలన పట్టా భూములలోకి నీరు చేరి దాదాపు 30 ఎకరాలలో పత్తి పంట మునిగిపోయింది. మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారిని వర్షిత, విస్తరణ అధికారిని అనురాధ లతో కలిసి బిఆర్ఎస్ నాయకులు అందోజు శంకరాచారి స్థానిక రైతులతో కలిసి మునిగిన పత్తి పంటను పరిశీలించారు. భూమి దున్నకాలు, విత్తనాలు, అడుగు మందు లకు కలిపి ఎకరాకు పదివేలు పైగా పెట్టుబడి పెట్టామని రైతులు వంగూరి శ్రీనివాసులు, ప్రభు, దామోదర్, వంగూరి మల్లేష్, శంకర్, నరసింహ, జోకు లింగస్వామి , వలని రమేష్ విలపించారు.అకాల వర్షంతో మునిగిన పంటకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేసి సాయం అందేలా చూస్తామని హామీనిచ్చారు. ఈ రైతు భరోసా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం పెంటయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, మండల యువ నాయకులు గడ్డం నరేష్, ముత్యాలు, బచ్చన బోయిన యాదయ్య, వంగూరి మల్లేష్, సుక్క స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా ట్యాంక్ నల్లాలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ – నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామపంచాయతీ ఉన్నత పాఠశాల లోని నీటి సరఫరా ట్యాంకు యొక్క నల్లాలను నిన్న,మొన్న సెలవు రోజులలో ఎవరో గుర్తు తెలియని వాళ్ళు విరగ్గొట్టి, నీటి ట్యాంకు ను వినియోగించకుండా చేశారు.మధ్యాన భోజనమునకు, విద్యార్థుల అవసరాలకి తీవ్ర కలుగుచున్నది. గతంలో మూడు సార్లు చేసినారు. దీనివల్ల పాఠశాలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది గ్రామ పెద్దలు, అధికారులు ఇలాంటి వారిపై చర్య తీసుకోవాల్సిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాలు,ఉపాధ్యాయులు కోరుచున్నారు.

# నాగిలిగొండ గ్రామానికి దళిత బంధు చెక్కుల పంపిణీ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో, దళిత బంధు పథకంలో భాగంగా నాగిలిగొండ గ్రామానికి చెందిన చాట్ల నీలాబంరం ట్రాక్టర్ నీ అందుకోవడం జరిగింది.మరో 14 మంది నాగిలిగొండ గ్రామానికి చెందిన వారు వివిధ యూనిట్స్ కి సంబంధించిన చెక్కులను అందుకోవడం జరిగింది ఇది లబ్ధిదారుల ఆర్థిక స్వావ లంబనకు దోహద పడనుందని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మదుపల్లి భాస్కర్,బందెల నాగార్జున,నవీన్ బాబు, నాగిలిగొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చాట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# విజేత, విజ్ఞాన్ పాఠశాలల్లో ఘనంగా బోనాల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని విజేత స్కూల్ మరియు విజ్ఞాన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం నాడు ఆషాడ మాసం బోనాల పండుగ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.వారు బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సుందర్,వసుధ తో పాటు ఉపాధ్యాయులు విజయ, లక్ష్మి, మధుమిత, గణేష్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-07-2025


# విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి



**రాష్ట్ర జేఏసీ జాయింట్ డిప్యూటీ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి**

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని రాష్ట్ర జేఏసీ జాయింట్ డిప్యూటీ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎస్ ఈ నిజామాబాద్ సర్కిల్ కార్యాలయం ముందు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఇందులో ముఖ్యఅతిథిగా రాష్ట్ర జేఏసీ జాయింట్ డిప్యూటీ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న 19600 మంది ఆర్టిజన్ కార్మికులను విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని, ఒకే సంస్థలు అమలు చేయాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలన్నారు. కన్వర్షన్ చేయడం వల్ల ప్రభుత్వానికి గాని మేనేజ్మెంట్ గాని ఎలాంటి ఆర్థిక భారం పడదని వారు కోరారు. రేపు జరగబోయే చర్చలలో జాయింట్ కమిషనర్, మేనేజ్మెంట్ అగ్రిమెంట్ చేసుకుని స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేయాలని, సంస్థలో ఉన్న ఎగ్జిటింగ్ రూల్స్ ఇవ్వాలని ఆయన కోరారు. లేని పక్షంలో ఈ రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకుపోవడానికి సమ్మెకు కూడా వెనకాడమని ఆయన అన్నారు. టీజీ జెన్కో, టీజీ ట్రాన్స్కో, టీజీ ఎన్పీడీసీల్, టీజీ ఎస్పిడీసీల్ సంస్థలలో ఒకే సంస్థ ఒకే రూల్ ఇంప్లిమెంట్ చేసి స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేయాలని, విద్యా అర్హత ఆధారంగా పదోన్నతలు కల్పించాలన్నారు.లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా 19645 కార్మికులు మెరుపు సమ్మెకు దిగుతామని టీవీఏసి జేఏసీ నిజామాబాదు జిల్లా నాయకులు యాజమాన్యాలకు హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఛైర్మెన్ సుజాయిత్ అలీ, కో ఛైర్మన్ రవికిరణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లూరి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి జాదవ్,డివిజన్ ఛైర్మెన్ లు, సెక్రెటరీలు, కామారెడ్డి జేఏసీ నాయకులు కే. నర్సా గౌడ్, ఎం. సునీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ అచ్చితానందన్‌కు నివాళులర్పించిన సిపిఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో కేరళ కమ్యూనిస్టు పార్టీ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి. ఎస్. అచ్చితానందన్ ఫోటోకు పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. ఓమయ్య మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు నిర్మాతల్లో ఒకరైనటువంటి మరణం కమ్యూనిస్టు పార్టీకి ఈ దేశ ప్రజానీకానికి తీరని లోటు అని అన్నారు. ప్రధానంగా కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడానికి అచ్యుతానందన్ కృషి ఎంతో ఉందని, నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం ఈ దేశంలో ఉన్న 95% ప్రజల సంక్షేమం కోసం కులరహిత సమాజం కోసం కార్మిక వర్గ రాజ్యాధికారం కోసం తన చివరి శ్వాస వరకు పనిచేశారని అన్నారు. పదహారేళ్ల వయసులో యువకుడిగా భారతదేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొనడంతో పాటు భారతదేశ స్వతంత్ర అనంతరం ప్రజా సమస్యల కోసం పని చేసిన నాయకుడు లేకపోవడం బాధాకరమని, ఆయన ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకపోవటం కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు పనిచేయాల్సిన అవసరం ఉందని, అప్పుడు మాత్రమే ఆయనకు మనం అర్పించేటటువంటి నిజమైన నివాళి అని అన్నారు.



ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పిన్నెల హనుమాన్లు, రఘురాం నాయక్, భానుచందర్, రేవతి, మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్స్ లని ఇచ్చారు లెక్చరర్లను మరిచారు..



**టీజీవీపీ ఆధ్వర్యంలో ధర్నా**

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ బిక్కనూర్ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొద్ది రోజుల క్రితం వచ్చినటువంటి కోర్స్ కు సంబంధించిన బయాలజీ బోటనీ ,మరియు ఎంపీసీకి సంబంధించిన కెమిస్ట్రీ సబ్జక్ట్ చెప్పేటటువంటి ఉపాధ్యాయులు కళాశాలలో లేరు అని దీనిపై నోడల్ ఆఫీసర్ సలాం కుఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోనటువంటి పాపాన పోలేదు . వెంటనే ఈ సమస్యపై ఆర్ ఐ ఓ స్పందించి అలాగే కామారెడ్డి జిల్లా జూనియర్ కళాశాల నోడల్ ఆఫీసర్ సలాం ప్రత్యేక దృష్టి పెట్టి భిక్కనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మూడు సబ్జెక్టుల లెక్చర్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు .అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గాని ఇప్పటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అని విద్యాశాఖ అధికారులు విద్యార్థుల భవిష్యత్తులతో చెలగాటం ఆడకుండా వీలైనంత తొందరగా బిక్కనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కి మూడు పోస్టులు ఏవైతే ఖాళీగా ఉన్నాయో వాటిని వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు అలాగే కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులను కోరడం జరిగింది .లేనియెడల డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఊరుకోమని తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి బిక్కనూరు శాఖ వారు డిమాండ్ చేసారు. లెక్చర్లులేకపోవడంతో విద్యార్థులు కామారెడ్డి రామాయంపేట కళాశాలలకు వలస వెళుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త కోర్సులు మంజూరు చేసి తీరా విద్యార్థులు జాయిన్ అయిన తర్వాత ఉపాధ్యాయులను కేటాయించకపోవడం చాలా దారుణమైన పరిస్థితి అని పేర్కొన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి లెక్చరర్లను కేటాయించకపోతే కళాశాలలో ప్రవేశం పొందిన మిగతా విద్యార్థులు కూడా వేరే కళాశాలలకు వలస వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఇట్టి విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. లేనియెడల టీజీవిపి బిక్కనూర్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ సమీర్ ,మండల ప్రెసిడెంట్ భరత్, కార్తీక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## కామ్రేడ్ అచ్యుతనందన్‌కీ నివాళులు

### సీపీఎం బాలానగర్ మండల కమిటీ...



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండలం లోని దిల్ కుష్ నగర్ బస్తీ లో కామ్రేడ్ అచ్యుతనందన్ కీ నివాళులు అర్పించిన సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యులు ఏ. విజయ నివాళులు అర్పిస్తూ వారు ఆమె మాట్లాతు దేశం లో పేద ప్రజల కోసం 17సం. లోనే ప్రజా పోరాటాలలో కీ వచ్చిన మహా మనిషి కామ్రేడ్ అచ్యుతనందన్ కేరళ రాష్ట్ర నికి ముఖ్యమంత్రి గా ఉంటూ పేద ప్రజలకు అనుకూలమైన సంస్కరణ లు తీసుకు వచ్చాడు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మహానాయకుడు చిన్న కార్యకర్త నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులకు ఎదిగిన నాయకులు అయన 101సం. లు జీవితంలో అతని జీవితం మొత్తం చనిపోయేవరకు ఎర్ర జెండా కోసం నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంజలీ, బస్తి ప్రజలు పాల్గొన్నారు...

## ఘనంగా బేగం పేట్ నల్లపోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు

**పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలి.. బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త–కూకట్ పల్లి

బేగం పేట్ పరిధి లో మాతాజీ నగర్ లోని నల్లపోచమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకురాలు రాధ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు రారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు.భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విశాల్ సుధాం,అరుణ్,పర్వేజ్,శివ చౌదరి,మధురి రాము,వాసు,రమణ,పాల్గొన్నారు..

## మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో 26న అలై బలై కార్యక్రమం..

**ఆహ్వాన పత్రిక అందుకున్న బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ, పుట్ట శివశంకర్..**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీల వర్గీకరణ కోసం, అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు, బలహీన, పీడిత వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కి సన్మానం కార్యక్రమం ఓల్డ్ బోయిన్పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న అలై బలై కార్యక్రమానికి రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను కూకట్ పల్లి బిజెపి పార్టీ ఇంచార్జి మాధవరం కాంతారావు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్లహరికృష్ణ, శేర్లింగంపల్లి నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు పుట్ట శివశంకర్, బిసి సంఘ నాయకులు వెంకట నరసింహా రావు, నాగమల్లేశ్వర రావు, టైలర్ మల్లేష్. కే.రాఘవేంద్ర చారి తదితర బీసీ నాయకులు అందరిని తీసుకొని రావాలని ఆహ్వానించడం జరిగింది, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకు కులాల మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనారిటీ సోదర, సోదరీమణులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలియజేశారు...

## ఏరియా ఆసుపత్రి ఆవరణలో బోనాల మహోత్సవం..

**హాజరైన పోచారం శ్రీనివాస్ రెడ్డి..**



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో పి ఎస్ ఆర్ టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆషాఢమాసం బోనాల పండుగ ఉత్సవాలలో మంగళవారం నాడు పాల్గొని బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు.ఈ బోనాల పండుగ ఉత్సవాలలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిదులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## సంగం తండాలో తీజ్ ఉత్సవ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలో సంగెం తండాలో మంగళ వారం నాడు తీజ్ పండగ సందర్భంగా నాయక్ కారోబార్ పకీర నాయక్ ఇంటి దగ్గర పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీ నారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, నాయకులు అరిగే నారాయణ,అశోక్నాయక్ ,రమేష్ నాయక్, దశరథ్ నాయక్, హెూమ్ లానాయక్,తదితరు,పాల్గొన్నారు.

## పలువురికి నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి మల్లేష్ తండ్రి మేడి నర్సయ్య ఇటీవల అనారోగ్యం మృతిచెందారు. అదే గ్రామానికి చెందిన సిద్ధం పిచ్చమ్మ మరణించగా ఇరు కుటుంబాలను మంగళవారం తుంగతూర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ వారి నివాసాలకు వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు గుండగానిఅంబయ్య, యారాల రాంరెడ్డి మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న నాగారం మండల యూత్ అధ్యక్షుడు ఈధుల కిరణ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోమల బాలమల్లు అంజి చిరంజీవి గ్రామ శాఖ అధ్యక్షులు బండగొర్ల యల్లయ్య కన్నెబోయిన మల్లేష్ తీగుళ్ల యాదగిరి కన్నెబోయిన మహేష్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



ఈనెల 27 ఆదివారం రోజున మాలల ఆత్మీయ సమ్మేళనం బాన్సువాడ పట్టణంలో గల మీనా గార్డెన్ నందు మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ అన్నారు. మాలల రిజర్వేషన్ల కోసం, మాలల హక్కుల కోసం పోరాటం చేస్తుందని అందుకని మాలలందరు అధిక సంఖ్యలో హాజరైకార్యక్రమంను విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం డివిజన్ నాయకులు బిచ్కుంద ప్రశాంత్ కుమార్,బిచ్కుంద రాములు, జంగం సాయిలు, అయ్యాల పోచారం, ,న్యాలకంటి గంగాధర్, న్యాలకంటి సంతోష్, బిచ్కుంద రాజు, రాములు, జంగం రాజు, ప్రేమ్,బిచ్కుంద బాలయ్య,రెడ్డి ఆనంద్, సాయి కృష్ణ, సాయి కుమార్, బాలకృష్ణ, అస్కుల సంజీవ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్,తదితరులు,పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-07-2025


## ప్రాణాలు కోల్పోయిన వారికి ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ నుంచి రూ.5లక్షలు

**తెలంగాణ 1962 స్టేట్ హెచ్ ఆర్ హెడ్**

**బీ. కిరణ్ కిషోర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ నుంచి రూ.5లక్షలు అందజేస్తుందని తెలంగాణ 1962 స్టేట్ హెచ్ ఆర్ హెడ్ బీ. కిరణ్ కిషోర్ అన్నారు.నిజామాబాద్ జిల్లా 1962 ప్రాజెక్ట్ లో పారవేట్ గా విధులు నిర్వహించే జక్కిన రామకృష్ణ ఇటీవల అనారోగ్య కారణాలు వల్ల మరణించారు. తెలంగాణ 1962 స్టేట్ హెచ్ ఆర్ హెడ్ బీ. కిరణ్ కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో భాగంగా కానీ ఏ అనారోగ్య కారణాల వల్ల కానీ ఏ ఉద్యోగస్తుడైన ప్రాణాలు కోల్పోతే వారికి ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ నుంచి బాధిత కుటుంబాలకు కంపెనీ నుంచి రూ.5 లక్షల రూపాయలను అందజేస్తుందని అన్నారు. ఈ అమౌంట్ ను ఉద్యోగస్తుల నామినీకి అందజేస్తామని తెలిపారు. జక్కిన రామకృష్ణ కుటుంబానికి అండగా నిలిచి ఇట్టి అమౌంట్ కు సంబంధించిన చెక్కును ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ స్టేట్ హెచ్.ఆర్ హెడ్ బీ. కిరణ్ కిషోర్ చేతుల మీదుగా సంస్థ ముఖ్య కార్యాలయంలో జక్కిన రామకృష్ణ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ కంపెనీకి జక్కిన రామకృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జువ్వాడిలో 68 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో మంగళవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు 68 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ రేషన్ కార్డులు పేద ప్రజలకు వరం లాంటివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ షాప్ డీలర్ అసోసియేషన్ సెక్రటరీ శంకర్ రావు, పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భూమేష్, ఇందిరమ్మ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు వినయ్, ఎన్.ఎస్.యు.ఐ. ఉపాధ్యక్షులు మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్, చాకలి సాయిలు, లక్ష్మీపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 వేల కోట్ల విలువైన హౌసింగ్ బోర్డు భూములపై రేవంత్ సర్కార్ కన్ను..

**ఎమ్మెల్యే కృష్ణా రావు ప్రభుత్వం**

**ఆ భూముల వేలం ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి..**

**ఈ 18 నెలల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి**

**18 పైసలు కూడా ఇవ్వలేదు..**

**కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం..**

**ఆగ్రహం వ్యక్తం చేసిన కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్పల్లి అభివృద్ధి కోసం పైసా ఇవ్వకుండా వేలకోట్ల రూపాయల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటుందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలంపై కె.పి.హెచ్. బి కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతీసారి కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని స్థలాలకు వేలం పాట నిర్వహిస్తూ భూములను అమ్ముకుంటున్నదని ఎద్దేవా చేశారు. 1400 ఎకరాలలో ఏర్పాటైన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు స్థలంలో 10 శాతం భూమిని ప్రజల వినియోగార్థం కేటాయించటం జరిగిందని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి భూములను సైతం వేలం వేస్తున్నదని, మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డు ఉండగా, హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం తమ ప్లాన్ లో 40 ఫీట్లు రోడ్డు చూపిస్తూ మిగిలిన స్థలాన్ని వేలం వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూములను వేలం వేసిందని, కానీ ఈ 18 నెలల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి 18 పైసలు కూడా ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హౌసింగ్ బోర్డు స్థలాలను వేలం వేయటం కాకుండా వాటిని పరిరక్షించి వాటిలో పార్కులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఉపయోగ పడేలా చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజులలో సుమారు 5 వేల కోట్ల రూపాయల విలువైన హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయనున్నదని, ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకొని ఆ భూములను ప్రజల అవసరం కోసం వినియోగిలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. అంతకు ముందు హౌసింగ్ బోర్డులోని విఘ్నేశ్వర ఆలయంకు అనుకుని పక్కనే వున్న హౌసింగ్ బోర్డు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, సతీష్ అరోరా, కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

## డిజిటల్ రికార్డుల ఆధారంగా రుణాలు మంజూరు చేయాలి

**బ్యాంకర్లకు కలెక్టర్ సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రైతులకు డిజిటల్ రికార్డుల ఆధారంగా రుణాలు మంజూరు చేయాలని అన్ని బ్యాంకులకు సూచించామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణాల మంజూరు కోసం బ్యాంకులు రైతుల పట్టాదార్ పాస్ బుక్కులను తమ వద్ద అట్టి పెట్టుకోవాల్సిన అవసరం లేదని, పాస్‌బుక్ పేరుతో దరఖాస్తుదారులకు రుణాలను తిరస్కరించకూడదని అన్నారు. భూ భారతి చట్టం - 2025 లోని సెక్షన్ 10(6), సెక్షన్ 10(7) ల ప్రకారం, భూములపై రుణాలను మంజూరు చేసే సందర్భంలో భూ హక్కుల రికార్డులను ఉపయోగించి రుణాలను ప్రాసెస్ చేయాలన్నారు. రుణాల కోసం బ్యాంకులు రైతులకు సంబంధించిన పట్టా పాస్‌బుక్ -కమ్- టైటిల్ డీడ్‌ను తమ వద్ద ఉంచుకోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను అత్యవసరంగా పరిగణిస్తూ వెంటనే అమలు చేయాలని బ్యాంకర్లకు ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు.

## అక్రమంగా నిర్మించిన హెల్త్ సెంటర్ ని కూల్చివేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలూరు మండలం హుంస గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ ను కూల్చివేయాలని మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన జక్క సంజు.హుంసా గ్రామంలోని గ్రామ పంచాయితీ పక్కన ఉన్న తన పూర్వీకుల స్థలంపై ఉన్నటువంటి ఇల్లు కూల్చివేసి హెల్త్ సెంటర్ ను నిర్మిస్తున్నరన్నారు.ఈ విషయంపై తాను హైకోర్టు నీ ఆశ్రయించగా ఈస్థలం గ్రామ పంచాయితీ సంబందించింది కాదు అని ఈ స్థలం పై ఎటువంటి నిర్మాణం చేయకూడని ఒకవేళ నిర్మాణం చేసిఉంటే తక్షణమే నిర్మాణంకు పూర్వం ఉన్న స్థితిని యధా విధంగా ఉంచాలని హై కోర్ట్ ఆర్డర్ జారీ చేసిందని వివరించారు.ఆర్డర్ వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా హెల్త్ సెంటర్ పై ఎలాంటి యాక్షన్ తీసుకోలేదన్నారు.ఈ నిర్మాణం పై కొందరు రాజకీయ లబ్ది పొందడానికి చూస్తున్నారని వివరించారు.సర్పంచ్ ఎంపీటీసి ఎన్నికలలో ఆసరాగా ఉపయోగించుకోవడానికి చూస్తున్నారని అన్నారు.హై కోర్ట్ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం తక్షణమే హెల్త్ సెంటర్ ను కూల్చి వేసి తన స్థలాన్ని తనకు అప్పగించాలని సబ్ కలెక్టర్ ను వినతిపత్రంలో కోరారు.

## అరె కటిక సంఘం ఆధ్వర్యంలో బోనాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని అరె కటిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు ఇంటి వద్ద బోనం తయారు చేసి గుడికి తీసుకు వచ్చి అమ్మవార్లకు సమర్పించారు. సంస్కృతీ సంప్రదాయం ఉట్టి పడే విధంగా అమ్మవార్ల కు బోనం సమర్పించారు. పాడి పంటలు సంవృద్దిగా ఉండాలని మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్ ముఖ్య అతిధి గా హాజరయ్యారు.

## మల్లికార్జున్ కార్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సురేష్ షట్కర్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గే ని ఢిల్లీలో మంగళవారం నాడు కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్తెలంగాణ కాంగ్రెస్నాయకులు ప్రజా నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఖర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపా రూ. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఉపాధ్యక్షులు బొంతు రాంమోహన్, కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, తదితర నాయకులున్నారు.

## నాగారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



నాగారం మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.80 లక్షల నిధులతో మంజూరైన పలు భవనాలకు మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శంకుస్థాపన చేశారు. ఫణిగిరి గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించబడిన సిసి రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా పసునూరు గ్రామంలో 20 లక్షలతో మంజూరైన గ్రామపంచాయతీ భవనం, నాగారం గ్రామానికి 12 లక్షలతో అంగన్వాడీ భవనం, మాచిరెడ్డిపల్లి గ్రామమంలో రూ.12 లక్షలతో మంజూరైన అంగన్వాడీ కేంద్రం భవనాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రైతుల యొక్క ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ తొమ్మిది కోట్లతో రైతు భరోసా, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులను పంపిణీ చేస్తూ రైతులకు పేదలకు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. 52 వేల మెజార్టీతో తుంగతుర్తి ప్రజలు నన్ను గెలిపించారని అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.పసునూరు గ్రామంలోమల్లేపాక శ్రీను కుమార్తె మల్లపాక శ్రీజ, ఉన్నత చదువుల కోసం 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా రెండు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సొజు చామంతి నరేష్,పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, మాజీ జడ్ పి టి సి కడియం పరమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు షేక్ వలి,మాజీ పిఎస్ఎస్ చైర్మన్ గుంటకండ్ల అశోక్ రెడ్డి, బొజ్జ శ్రీధర్, పంది శ్రీను, జిల్లా నాయకులు వెంకట బిక్షం, పసునూరు, మాజీ ఎం పి టి సీ మంజుల,అజాద్ యూత్ క్లబ్ సభ్యులు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, మంగదుడ్ల దశరథ,చిత్తలూరి వెంకటయ్య,నాతి వెంకన్న, పాల్వాయి పరుశురాములు,సైదులు, పొదిల వెంకన్న, పొదిల నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ గ్రౌండ్ వర్కర్స్ సమస్యను పరిష్కరిస్తా నుడా చైర్మన్ కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్‌లో గల ఐటిఐ గ్రౌండ్ సమస్యలను పరిష్కరిస్తానని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. నిజామాబాద్ లో ఐటీఐ వాకర్స్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నూడ చైర్మన్ కేశ వేణు ఆ గ్రౌండ్ ను సందర్శించారు. ఇందులో భాగంగా అక్కడ వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేశవ వేణు సమస్యలు తెలుసుకుని వాటిని త్వరలోనే పరిష్కమని హామీ ఇచ్చినట్లు వాకర్స్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు ను వారు ఘనంగా సన్మానించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులకు కేటాయింపు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంలో లబ్ధిదారులకు50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారుల సమక్షంలో లాటరీ పద్ధతి నిర్వహించి నెంబర్ వైజాగ్ కేటాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఆర్ ఐ, బాలయ్య, విద్యుత్ ఏఈ, సంకీర్త్ గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, రెవెన్యూ , మరియు పోలీస్ సిబ్బంది తోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్‌గా ఆకుల అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ గా ఆకుల అశోక్ నియమితులయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఆకుల అశోక్ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు విస్తృత సేవలను అందించారు. ఇందులో భాగంగా ఆయన అసిస్టెంట్ గవర్నర్ గా, డిస్ట్రిక్ట్ చైర్మన్ గా, డిప్యూటీ గవర్నర్ గా పలుమార్లు పలు హోదాలలో ఆయన రోటరీ క్లబ్ కు ఆయ న సేవలందించారు. అయితే 2025 నుంచి 2027 వరకు రెండు సంవత్సరాల పదవీ కాలా నికి గాను ఆయన రోటరీ సర్వీస్ ట్రస్టుకు చైర్మన్గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్. వి. రాంప్రసాద్ ఆయనను అభినందించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-07-2025


# బ్లడ్ క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత..

## ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్/కామారెడ్డి



హైదరాబాదులోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రేఖ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ ఉండడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావాలని డాక్టర్లు సూచించడంతో రక్తదాత మురికి వంశీకృష్ణ సహకారంతో రక్తాన్ని అందజేయ డం జరిగిందని, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి పదవసారి రక్తదానం చేసి ప్రాణదాత గా నిలిచిన వంశీకృష్ణ కు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా సకాలంలో రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిరోజు 10 నుండి 20 మంది వివిధ రకాల రక్త గ్రూపులకు సంబంధించిన రక్తం అవసరమని సంప్రదించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరంగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కుటుంబ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి తోటి వారి ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని అన్నారు.

# శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు ఎం.డి .మోహిన్ వారి ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతక ుముందు అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం ,పంచామృతాభిషేకం చేపట్టి ,అందంగా ముస్తాబు చేసి, ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి ,హారతులు ఇచ్చారు. అనంతరం సామూహికంగా మహిళలచే కుంకుమార్చన, లలిత, విష్ణు, సహస్రనామ పారాయణం చేపట్టారు. సాయంత్రం పల్లకి సేవ ,భజన నిర్వహించి, అల్పాహారం వితరణ చేశారు. అన్న ప్రసాద వితరణ దాతకు ఆలయ కమిటీ తరపున పూలమాల, జ్ఞాపిక ,శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. విశ్వపాలని జగన్మాత కరుణాకటాక్షములు వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, అమ్మవారి భక్తులు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడలో రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలు ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం నాడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 27న కామారెడ్డి కళాభారతిలో నిర్వహించబోయే రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా అలై బలై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెర్రె నరసింహులు తో పాటు మన్నె చిన్న సాయిలు, తదితర దళిత సోదరులు, పాల్గొన్నారు.

# ముగిసిన బంజారా తీజ్ పండుగ వేడుక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంగం తండాలో మంగళవారం నాడు వైభవంగా ముగిసిన బంజారా తీజ్ పండుగ వేడుకలు . పెండ్లి కానీ ఆడపిల్లలు తమ జీవితంలో ఉన్నతమైన భర్తలు లభించి, ఉన్నత స్థానాలకు ఎదగాలని, ప్రకృతి పాడిపంటలతో కలకలలాడుతూ, అధిక వర్షపాతం ఉంటూ, ఎలాంటి అంటూ వ్యాధులు ప్రబలీలకుండా తండా సుభిక్షంగా ఉంటూ నిర్వహించే ప్రకృతి పండుగ తీజ్ పండుగ,బంజారా సాంస్కృతిక ని కాపాడి రాబోయే తరకు అందించడమే మా లక్ష్యం, ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీజ్ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ బడ్జెట్ ను కేటాయించాలి, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గిరిజన బాలికల గురుకుల, హాస్టల్లలో పాఠ్యపుస్తకాల్లో తీజ్ పండుగను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ బంజారా సమాజం తరఫున ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నాము.

# లెక్చరర్లను వెంటనే నియమించాలని టీజీవీబీ ఆధ్వర్యంలో ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ బిక్కనూర్ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొద్ది రోజుల క్రితం వచ్చినటువంటి కోర్స్ కు సంబంధించిన బయాలజీ బోటనీ ,మరియు ఎంపీసీకి సంబంధించిన కెమిస్ట్రీ సబ్జక్ట్స్ చెప్పేటటువంటి ఉపాధ్యాయులు కళాశాలలో లేరు అని దీనిపై నోడల్ ఆఫీసర్ సలాం కుఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోనటువంటి పాపాన పోలేదు . వెంటనే ఈ సమస్యపై ఆర్ ఐ ఓ స్పందించి అలాగే కామారెడ్డి జిల్లా జూనియర్ కళాశాల నోడల్ ఆఫీసర్ సలాం ప్రత్యేక దృష్టి పెట్టి భిక్కనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మూడు సబ్జెక్టుల లెక్చర్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు .అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గాని ఇప్పటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించక పోవడం సిగ్గుచేటు అని విద్యాశాఖ అధికారులు విద్యార్థుల భవిష్యత్తులతో చెలగాటం ఆడకుండా వీలైనంత తొందరగా బిక్కనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కి మూడు పోస్టులు ఏవైతే ఖాళీగా ఉన్నాయో వాటిని వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు అలాగే కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులను కోరడం జరిగింది .లేనియెడల డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఊరుకోమని తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి బిక్కనూరు శాఖ వారు డిమాండ్ చేసారు. లెక్చర్లులేకపోవడంతో విద్యార్థులు కామారెడ్డి రామాయంపేట కళాశాలలకు వలస వెళుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త కోర్సులు మంజూరు చేసి తీరా విద్యార్థులు జాయిన్ అయిన తర్వాత ఉపాధ్యాయులను కేటాయించకపోవడం చాలా దారుణమైన పరిస్థితి అని పేర్కొన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి లెక్చరర్లను కేటాయించకపోతే కళాశాలలో ప్రవేశం పొందిన మిగతా విద్యార్థులు కూడా వేరే కళాశాలలకు వలస వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఇట్టి విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. లేనియెడల టీజీవిపి బిక్కనూర్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ సమీర్ ,మండల ప్రెసిడెంట్ భరత్, కార్తీక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం

## నోడల్ అధికారిగా మహేందర్ నాయక్ నియామకం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సెంట్రల్ జాయింట్ సెక్రటరీ మిస్టర్ అతుల్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వాహకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. మహామన మదన్మోహన్ మాల్వి 1928లో భారత దేశంలోని పేద వెనుకబడిన పిల్లలకు స్కౌటింగ్ అర్హత కల్పించాలని సంకల్పంతో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ప్రారంభించారు. అప్పట్లో అది ఒక సాధారణ సంఘంగా కొనసాగుతున్నా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొందిన సంఘంగా అభివృద్ధి చెందింది. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ సంస్థలు మిస్టర్ బద్రీనాథ్ రీజనల్ ఆర్గనైజింగ్ కమిషనర్ అనే కీలక పదవికి నియమితులయ్యారు. ఈ నియామకంతో ఆయనకు తూర్పు తీర రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో స్కౌటింగ్ కార్యకలాపాల సమన్వయ బాధ్యతలు అప్పగించబడ్డాయి. తన దీర్ఘ అనుభవం, పరిపక్వతతో మిస్టర్ బద్రీనాథ్ స్కౌటింగ్ ఉద్యమానికి కొత్త ఊపును తీసుకువస్తారని సంస్థ నమ్మకం వ్యక్తం చేసింది. ఈ ప్రాంతాలలో యువత సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొనేలా ఆయన ప్రణాళికలు రూపొందించనున్నారని తెలియజేశారు. ఆయన నాయకత్వంలో హిందుస్థాన్ స్కౌటింగ్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజంపై సానుకూల ప్రభావం చూపుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం యొక్క పరిపాలన వ్యవహారాల్లో డాక్టర్ ప్రవీణ్ ను స్టేట్ చీఫ్ కమిషనర్ గా డాక్టర్ సురేష్ ను స్టేట్ సెక్రటరీగా అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇద్దరూ తమ అనుభవంతో సంస్థకు మరింత బలాన్ని చేకూర్చుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కేంద్రస్థాయిని ప్రతినిధించే బాధ్యతలతో మిస్టర్ మహేందర్ నాయక్ ని నోడల్ అధికారిగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన తన గత అనుభవం సంకల్పం సమర్థతను పరిగణలోకి తీసుకొని ఈ పదవికి ఎంపిక చేశారు. ముందున్న కార్యక్రమాల సమన్వయం, కేంద్ర, ప్రాంతీయ విభాగాల మధ్య సమర్థవంతమైన సమాచార ప్రవాహం, పర్యవేక్షణ బాధ్యతలు ఈ నూతన నియామకంతో మరింత బలపడనున్నాయి...

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం

## కాంగ్రెస్ పార్టీ కి కష్టపడి పని చేసిన వారికే పదవులు

## ముఖ్యఅతిథిగా ఏఐసిసి పరిశీలకుడు జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్

## తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




తిరుమలగిరి మండల కేంద్రంలోఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తిరుమలగిరి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసిసి పరిశీలకుడు నల్గొండ జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకుల ప్రత్యేక సమావేశం జరిగినది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగించిన ఏఐసీసీ పరిశీలకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తుంగతుర్తి గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పనిచేసిన వారికి నామినేట్ పదవులు మరియు గ్రామపంచాయతీ, సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎంపీపీ, మిగతా ఈ పదవులు అయినా కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా దక్కుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. తుంగతుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ 9 మండలాల పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు పత్రికేయ మిత్రులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలనలో గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా,నాగారం మండలంలో మంగళవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఫణిగిరి గ్రామంలో 35లక్షల వ్యయంతో సీసీ రోడ్లు,పసునూరు గ్రామంలో 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనం, నాగారం, మాచిరెడ్డి పల్లె గ్రామాలలో 12 లక్షల చొప్పున వ్యయంతో అంగన్వాడీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ప్రజా పాలనను అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అనంతరం పసునూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి, నాగారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్, తాసిల్దార్ కిషోర్ శర్మ పిఆర్డిఈ బాబురావు ఎంపీడీవో మారయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయి కుమార్,పిఏసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు రెడ్డిమల్ల విజయ నాయకులు గుంటకండ్ల అశోక్ రెడ్డి, పానుగంటి నరసింహా రెడ్డి,పసుపులేటి వెంకట్ రెడ్డి,వెంకట బిక్షం,కడియం పరమేశ్, ఎలమకంటి సోమయ్య,బయ్యం వెంకన్న,రాంరెడ్డి,మంగదుడ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ కార్పొరేటర్లతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండాలి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉన్న ఎడల వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎక్కడైనా డ్రైనేజ్, రోడ్లు మంచినీటి సమస్య ఉన్న ఎడల నిత్యం ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకుని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు .. మహేశ్వరి శ్రీహరి , మందడి శ్రీనివాసరావు.. మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ , మాధవరం రంగారావు, పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
23-07-2025


# పండగ వాతావరణం లాగా రేషన్ కార్డుల పంపిణీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి:**

జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పటిష్ట కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని తెలిపారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేసేందుకు లక్ష్యాలకు అనుగుణంగా నిర్విరామంగా కృషి చేయాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని వేగం పెంచి ప్రత్యేక కార్యాచరణ ద్వారా 15 రోజుల్లో పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలన్నారు. వనమహోత్సవం టార్గెట్ పూర్తి అయిన దగ్గర జియో టాకింగ్ తప్పనిసరి అని తెలిపారు. నేషనల్ హైవేస్ పూర్తి అయిన దగ్గర ప్లాంటేషన్ కార్యక్రమం పూర్తిచేయాలని, దేవాలయ భూముల్లో ప్లాంటేషన్ విషయంపై దృష్టి సారించాలన్నారు, దేవాలయ ఆవరణలో బయో ఫెన్సింగ్ కింద చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని మార్కింగ్ చేసుకుని ఇండ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అధికారులు సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సంక్షేమ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పన పై క్షేత్రస్థాయిలో సంక్షేమ శాఖ అధికారులు పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మిడ్ డే మీల్స్ తయారు చేసే సిబ్బందికి అవగాహన తప్పనిసరి ఉండాలన్నారు 15 ఫైనాన్స్ కమిషన్ వర్క్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లాలో ఫీవర్ కేసులపై ప్రత్యేక డేటా సిద్ధం చేసుకుని అని అడుగు కేంద్రాలలో అన్ని రకాల మందులు స్టాక్ ఉంచుకోవాలని వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగాడెంగ్యూ మలేరియా జ్వరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు, పౌరసరఫరాల శాఖ ద్వారా సిఎంఆర్ డెలివరీ విషయంలో మిల్లర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇస్తూ ఈనెల 27 లోపు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జోజి, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డి ఎం హెచ్ వో డాక్టర్ శ్రీరామ్, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ ,ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్ ,హౌసింగ్ పీడీ మాణిక్యం, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కులగణనను సక్సెస్ చేశాం..

(మొదటి పేజీ తరువాయి)..




ప్రతి బ్లాక్‌కు ఒక అధికారిని నియమించామనీ, పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో సర్వే జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే వివరాలను స్వతంత్ర అనుభవజ్ఞుల కమిటీతో కలిసి విశ్లేషణ చేయించామని తెలిపారు. పారదర్శకంగా, పకడ్బందీగా సర్వే పూర్తి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు అసెంబ్లీలో బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా మద్దతు ఇచ్చారనీ, పార్లమెంట్‌లోనూ పార్టీలకు అతీతంగా బీసీ బిల్లుకు మద్దతు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదన్నారు. 50 శాతం రిజర్వేషన్ల క్యాప్‌ను తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందనే ఆర్డినెన్స్ తీసుకువచ్చామనీ, ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదముద్ర వేస్తారనే నమ్మకముందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు దళితులు, బీసీలు, మైనార్టీలు అంటే చిన్న చూపు ఉందన్నారు. దేశంలో ఈ వర్గాలకు మేలు జరుగుతుంటే ఆయన పదేపదే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రామచంద్రరావు పాత్ర ఏంటో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల బిల్లు మేమే తెచ్చామనీ, మేమే పరిష్కరించుకోవాలని బీజేపీ అధ్యక్షుడు ప్రకటిం చారని వివరించారు. వారు విషయాన్ని సరిగ్గా అవగాహన చేసుకోలేదని భావిస్తున్నానని వివరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అనేది కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంశమనీ, రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదన్నారు. భట్టి విక్రమార్క లీగల్ నోటీసులకు భయపడే వ్యక్తి కాదనీ, సమయం వచ్చినప్పుడు పార్టీగా, వ్యక్తిగా లీగల్ నోటీసులకు సమాధానం చెబుతానని అబి ప్రాయ పడ్డారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు ఈ పద్ధతిలో కులగణన జరగలేదన్నారు. కులగణనకు సంబంధించి కేంద్రం ఏ సమాచారమడిగినా, ఎప్పుడైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కుల గణన విషయంలో అన్ని రకాల పరిణామాలను ఎదుర్కొనేందుకు ఒక పాజిటివ్ దక్పథంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పార్టీలకు అతీతంగా అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు సహకరించాయనీ, పార్లమెంట్‌లో అందుకు భిన్నంగా ఆయా పార్టీలు వ్యవహరిస్తాయని అను కోవడం లేదని చెప్పారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్ళు అన్ని గాలికి వదిలేశారనీ, మాకు నిబద్ధత ఉంది కాబట్టే ప్రణాళికా ప్రకారం ముందుకు వెళుతున్నామని గుర్తు చేశారు. కార్పొరేషన్ల చైర్మెన్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటుందని వివరించారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు..

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి:**



అవసరానికి అనుగుణంగా .జిల్లాలో సమృద్ధిగా 4,900 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ప్రతి డీలర్ ఎరువులు పురుగుమందుల స్టాక్ వివరాలు రైతులకు తెలిసేలా డిస్ప్లే బోర్డు లు ఏర్పాటు చేయాలి శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.మెదక్ జిల్లా శివంపేట మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న యూరియా బస్తాల నిల్వను పరిశీలించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించారని కలెక్టర్ ప్రశ్నించగా, 151 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు వారి వారి పాస్ బుక్, ఎకరాలను బట్టి ఆధార్ కార్డు ద్వారా ఈ పాస్ మిషన్ ఆన్ లైన్ పద్ధతి ప్రకారం విక్రయించినట్లు . ఇంకా మా గోడౌన్లో 71 మెట్రిక్ టన్నులు స్టాక్ ఉందనికార్యాలయ అధికారి మధు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని అవసరానికి తగ్గట్టుగా 4,900 మెట్రిక్ టన్నులు అదనంగా నిల్వ ఉంచామన్నారు. జూలై నెలలో రావలసిన దానికంటే ఎక్కువగానే జిల్లాలో యూరియా నిలవలు ఉన్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి డీలరు కూడా ఫెర్టిలైజర్స్ స్టాక్ వివరాలు రైతులకు తెలిసే విధంగా డిస్ప్లే బోర్డుల ద్వారా సమాచారం ఉంచాలన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయని కాకుండా ఇతర వ్యాపారాలకు యూరియా వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వచ్చినయెడల, కఠిన చర్యలు తీసుకుంటామని యూరియా పక్క దారి పట్టకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,అలాగే సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల సహకారంతో వ్యవసాయ అధికారులతో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీని పరిశీలించి సీజనల్ వ్యాధులు వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. శానిటేషన్ విషయంలో తాగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. నీటి నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమల లార్వాలను నిర్మూలించడానికి ఆయిల్స్ బాల్స్ వేయడం, ఫాగింగ్ నిర్వహించడం, ఇంటింటికి తడి చెత్త పొడి చెత్త సేకరించడం, సంబంధిత విషయాలలో పటిష్ట కార్యకరణ ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట. వ్యవసాయ సహకార సంఘం సీఈఓ మధు, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నేడు మహాలక్ష్మి పథకం సంబరాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి:**

మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లా కి సంబందించి...ఇప్పటి వరకు ఆర్టీసీ లో మహిళలు ఉచితంగా ప్రయాణం ఈ పథకం సమర్థవంతంగా అమలు పై కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి విజయవంతంగా అమలవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని... బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై

# రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల సమీక్ష

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇళ్ళు, భూ భారతి, ప్రభుత్వ గురుకుల హాస్టల్‌లో సదుపాయాల కల్పన, మహాలక్ష్మి పథకం అమలు, వన మహోత్సవంలో మొక్కలు నాటడం, వన మహోత్సవం సందర్భంగా విరివిగా మొక్కలు నాటడం వంటి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై క్యాబినెట్ మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌లు వివిధ జిల్లాల జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాలను మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీమతి కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వివరించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారని యాదాద్రి కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్, శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారనారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారన్నారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని కోరామన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రుల కోరినట్లు వివరించారు. దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యా అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారన్నారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను నిర్వహించాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, జిల్లా వైద్యాధికారి మనోహర్, సంబంధిత అధికారులున్నారు.

**మంత్రులు వీడియోకాన్ ఫ్లస్‌లో కునుకుతీస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి!!**



## పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు!

(మొదటి పేజీ తరువాయి)..



దృష్టిలో ఉంచుకుని అదనంగా ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 166 మురికివాడల్లో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని వెల్లడించారు. హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజిగిరిలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడల్లో సర్వే నిర్వహించి.. పేదలు 25,501 కచ్చా ఇళ్లలో ఉంటున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది? జీం3 విధానంలో ఎన్ని ఇళ్లను నిర్మించవచ్చు? అనే అంశాలపై ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. అలాగే ఈ 4 జిల్లాల్లో పరిధిలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి హైదరాబాద్ పరిధిలో ఉంటున్నవారెవరూ వెళ్లడం లేదని, ఫలితంగా 30 వేల ఇళ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇల్లు దక్కినా, అక్కడికి వెళ్లని వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తిచేయాలని, అన్ని మౌలిక వసతులూ కల్పించి, మిగిలిపోయిన ఇళ్ల కేటాయింపులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం హౌసింగ్ కాలనీల తనిఖీ కోసం రూపొందించిన యాప్‌ను మంత్రి పొంగులేటి ఆవిష్కరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999